



జెండా వందనం చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, కలెక్టర్ ప్రతీక్‌జైన్



త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న ప్రభుత్వ సలహాదారు కేశవరావు, కలెక్టర్ మను చౌదరి




పంద్రాగస్టు వేడుకలను శుక్రవారం వికారాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి స్పీకర్ ప్రసాద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా, మేడ్చల్ జిల్లా కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు హాజరయ్యారు. ఈ ఇద్దరికి కలెక్టర్లు ప్రతీక్‌జైన్, మను చౌదరి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం అతిథిలు ఇద్దరూ కలెక్టర్లతో కలిసి జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

తెలంగాణ రైజింగ్ 2047

ఆదర్శమైన లక్ష్యాలతో ముందుకు

- లబ్దిదారులందరికీ సంక్షేమ ఫలాలు
- జిల్లా అభివృద్ధిని అధికారులు పరుగులు పెట్టించాలి
- ముఖ్య అతిథి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు
- ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాల అందజేత



మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు కేశవరావు

మేడ్చల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 నిర్దేశించుకుని లక్ష్యాన్ని సాధించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ సలహాదారు(పబ్లిక్ అఫైర్స్) డాక్టర్ కేశవరావు పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన

మిగతా 8వ పేజీలో...



ఆకట్టుకున్న స్టాళ్లు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. సెర్ప్, విద్యుత్, పౌరసరఫరాల, మెప్మా, ఇందిరా మహిళా శక్తి, గృహ నిర్మాణ, విద్యాశాఖ, సమగ్ర సంస్థలచే ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ మను చౌదరి, డీసీపీ, అదనపు కలెక్టర్లు సందర్శించారు.

195 మంది అధికారులకు..

ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులు మొత్తం 195 మందికి కలెక్టర్ మను చౌదరి, డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు.



మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో..

ఉత్తమ సేవలకు పురస్కారాలు 7ᵒ

అభివృద్ధిలో పరుగులు

- ప్రపంచ వేదికపై రాష్ట్రాన్ని నిలబెట్టాలన్నదే లక్ష్యం
- రాష్ట్రంలో వ్యవసాయ చరిత్రను తిరగరాశాం
- కొత్తగా 25,669 రేషన్ కార్డులు జారీ
- జిల్లాలో 4 కోట్ల మంది ఉచిత ప్రయాణం
- వెయ్యి కోట్లతో పర్యాటకాభివృద్ధి
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్
- అలరించిన విద్యార్థుల నృత్యాలు, స్టాల్స్
- 289 మందికి ప్రశంసా పత్రాల అందజేత

వికారాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రపంచ వేదికపై రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టాలనే ధృడ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ దిశగా అభివృద్ధి పరుగులు పెడుందని శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకం ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి మన దేశ ముఖ చిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగరాసి అన్నదాతల సంక్షేమానికి ఏడాదిన్నర కాలంలోనే లక్ష 13 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. నిరుపేదల

మిగతా 8వ పేజీలో...



వికారాబాద్ కలెక్టరేట్‌లో విద్యార్థుల నృత్యం



ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు టీఆర్ఆర్, మనోహర్‌రెడ్డి



30 ఫీట్ల జెండాకు మోక్షం

3 నెలల తర్వాత ఎగిరిన జెండా

తాండూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీలో మూడు నెలల క్రితం ఈదురు గాలులకు చిరిగిపోయిన 30 ఫీట్ల జాతీయ జెండా ఎట్టకేలకు శుక్రవారం ఎగిరింది. మూడు నెలలుగా కట్టెను జెండా లేకుండానే వదిలేశారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం కావడంతో ఆఘమేఘాలపై గురువారం రాత్రి మున్సిపల్ అధికారులు నూతన జెండాను తెప్పించి అమర్చారు. దీంతో తాండూరులో ఎత్తైన జాతీయ జెండా రెపరెపలాడం కనిపించింది.

రైల్వేలైన్ సర్వే పూర్తి

122 కిలోమీటర్ల మేర లైన్ క్లియర్

- ఈ మార్గంతో గోవాకు దారి సులభం
- రూ.2వేల కోట్లతో కొడంగల్ మీదుగా లైన్
- ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్‌రెడ్డి





వికారాబాద్ - కృష్ణా రైల్వేలైన్ సర్వేలో సిబ్బంది

కొడంగల్, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): అన్నీ రంగాల్లో వెనకబడిన కొడంగల్ ప్రాంతం నేడు అభివృద్ధి పథంలో దూసుకువెళ్తోంది. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు ఊపందుకోగా ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వేలైన్‌కు మార్గం సుగమమైంది. వికారాబాద్ - కృష్ణా నూతన రైల్వేలైన్‌కు సంబంధించిన తుది సర్వే పూర్తయింది. భూ సేకరణ, సాంకేతిక అంశాలపై అధికారులు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందిస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో డీపీఆర్ సర్వే నివేదిక రైల్వేబోర్డుకు చేరే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదిత మార్గం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించడంతో వేగంగా అడుగులు పడుతున్నాయి. రైల్వే కనెక్టివిటిలో భాగంగా వికారాబాద్, నారాయణపేట్ జిల్లాల్లోని పలు ప్రాంతాలను కలుపుతూ తుది సర్వే పూర్తయింది. వంద శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత మంత్రి అశ్వినివైష్ణకు విన్నవించారు. తుది సర్వేలో ప్రారంభ గమ్య స్థానాల మధ్య మార్గం, రైల్వేస్టేషన్‌ల ఏర్పాటులో ఎంత భూమి

మిగతా 8వ పేజీలో...




ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం

కొడంగల్ మీదుగా రైల్వేలైన్ కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నాం. ఈ లైన్ ఏర్పాటుకు మార్గం సుగమం కావడం సంతోషదాయకం. అన్నీ రంగాల్లో వెనకబడిన కొడంగల్ ప్రాంతం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఈ ప్రాంతం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం శుభసూచకం.

-బషీర్, సీపీఐ నాయకుడు, కొడంగల్

కొడంగల్ - కర్ణాటక రాష్ట్ర సరిహద్దు



కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కొడంగల్ మీదుగా పరిగి, కొడంగల్, నారాయణపేట, మక్తల్, కృష్ణా వరకు రైల్వేలైన్ ఏర్పాటు కానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి గోవాలోని మాడ్‌గావ్ రైల్వేస్టేషన్‌కు జడ్చర్ల, గద్వాల్, కర్నూల్, డోన్, గుంతకల్ నుంచి బళ్లారి, హుబ్లీ మీదుగా రైలు వెళ్తుంది. కృష్ణా మండలం సరిహద్దు ప్రాంతం కావడంతో రాయచూర్ రైల్వే జంక్షన్‌కు అతి సమీపం 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. వికారాబాద్ - కృష్ణా ప్రతిపాదిత రైలు మార్గం కార్యరూపం దాల్చితే హుబ్లీ, గోవాలోని మాడ్‌గావ్‌కు 40-50 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. తాండూర్ సిమెంట్ పరిశ్రమల నుంచి సిమెంట్ రవాణా సైతం సులభతరం అవుతుందని అధికారులు అంచనా వేశారు.



నేడు అనంతగిరికి గవర్నర్



వికారాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నేడు వికారాబాద్ జిల్లా కేంద్రానికి రానున్నారు. అనంతగిరిలోని హరిత రిసార్ట్స్‌లో నిర్వహిస్తున్న 3వ తెలంగాణ క్షయ, ఛాతీ వ్యాధుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ సదస్సుకు గవర్నర్‌తో పాటు శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరుకానున్నారు.

చించల్‌పేట్‌కు మంత్రి సీతక్క



వికారాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర పంచాయతీరాజ్‌రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) శనివారం నవాబ్‌పేట మండలం, చించల్‌పేట్‌లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు గ్రామానికి రానున్న ఆమె చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి గ్రామ పంచాయతీ, పీహెచ్‌సీ సబ్ సెంటర్, అంగన్వాడీ, వెటర్నరీ, డ్వాక్రా భవనాలు, బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించనున్నారు.

బంట్వారంలో మేకల షెడ్డు ఏర్పాటుకు రూ.కోటి మంజూరు



మాట్లాడుతున్న ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి

బంట్వారం ఆగస్టు15(ఆంధ్ర జ్యోతి): మండల కేంద్రం బంట్వారంలో మేకల షెడ్డు నిర్మాణానికి రూ.కోటి మంజూరైనట్లు మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో డైరెక్టర్లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సహకారంతో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మార్కెట్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. బంట్వారంలో ఎకరం ప్రభుత్వ స్థలంలో ఇటీవల మేకల సంతను ప్రారంభించడం జరిగిందన్నారు. అక్కడ షెడ్డు నిర్మాణానికి మంజూరైన రూ.కోటితో కంపౌండ్ వాల్, సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు, బోర్వెల్ వేయించడం జరుగుతుందన్నారు. సంతను మరింతగా అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మేకల సంతకు బంట్వారం, కోట్‌పల్లి మండలలు, కర్ణాటక రాష్ట్రం, కుంచారం తదితర గ్రామాల్లో నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ప్రతీ మేకల పెంపకందారులు దీన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శాకం నర్సింలు, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు

నేడు తాండూరులో సీపీఐ జిల్లా మహాసభ

» హాజరు కానున్న ఎమ్మెల్యే సాంబశివరావు



తాండూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): సీపీఐ జిల్లా మహా సభలకు తాండూరు పట్టణం వేదికైంది. నేడు(శనివారం) పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి ఈ మహాసభ ప్రారంభమవుతాయని పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ తెలిపారు. శుక్రవారం ఆమె తాండూరులో మీడియాతో మాట్లాడుతూ జిల్లా సమస్యలే ఎజెండాగా సభలు జరుగుతాయన్నారు. విద్యార్థులు, కార్మికులు, పారిశ్రామిక రంగం, రైతులు, రైతు కూలీలు, మహిళ సమస్యలపైనే ప్రధానంగా చర్చ ఉంటుందన్నారు. ఈ సభలకు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, పార్టీ జాతీయ వర్గ సభ్యురాలు పశ్య పద్మ, పలువురు రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. జిల్లా నలుమూల నుంచి ప్రధానంగా తాండూరు డివిజన్‌లోని విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆమె కోరారు. ప్రధానంగా ఈ సమావేశంలో డెలిగేట్స్‌తో మాట్లాడటంతో పాటు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కొట్టుకుపోయిన జుంటివాగు వింగ్‌వాల్



7

బీజేపీలో చేరుతాననడంలో వాస్తవం లేదు

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



తాండూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కొంత మంది తొత్తులుగా మారి తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. పది రోజులుగా తాండూరు ప్రాంతంలో తాను బీజేపీలో చేరుతారని ప్రచారం కొనసాగగా శుక్రవారం ఆయన దాన్ని వీడియోలో ఖండించారు. గతంలో బీజేపీ వేల కోట్ల కాంట్రాక్టు పనులు ఇస్తామని ఆశ జూపినా ఆశపడకుండా వారిని పట్టించిన వ్యక్తినని, అప్పట్లోనే బీజేపీ కుట్రలను బహిర్గతం చేశానని తెలిపారు. కొన ఊపిరి ఉన్నంత వరకు తాండూరుకు సేవ చేస్తానన్నారు. ముందుగా గువ్వల బాలరాజును బీజేపీలోకి పంపి, తర్వాత తాను బీజేపీలో చేరుతానని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని తెలిపారు. త్వరలోనే తాండూరుకు వస్తానని, తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కోరారు.

కళతప్పిన జెండా పండగ

విద్యార్థులు లేక బోసిపోయిన పాఠశాలలు
జెండా ఎగురవేసిన ఉపాధ్యాయులు


రెడ్డి ఘణాపూర్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో ఉపాధ్యాయులు

బషీరాబాద్/మొయినాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆయా పాఠశాలల్లో జెండా పండుగ కళ తప్పింది. విద్యార్థులు రాకపోవడంతో పాఠశాలల్లో సందడి కనిపించలేదు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై జెండా ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రభాతభేరీ, ర్యాలీలు వంటివి చేపట్టలేదు. క్రీడాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం వంటివి లేక పాఠశాలలు బోసిపోయాయి. విద్యార్థులు లేకుండా జెండా పండుగ జరుపుకోవడం ఇదే మొదటిసారి అంటూ రెడ్డి ఘణాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు వాపోయారు.

మొయినాబాద్‌లో ఎగరని జెండా

దేశమంతా స్వాతంత్ర్య వేడులను పురస్కరించుకొని శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా మొయినాబాద్ వార్డు కార్యాలయాల్లో మాత్రం త్రివర్ణ పతాకం రెపరెపలాడలేదు. ఈ ఏడాది జనవరిలో మొయినాబాద్ మున్సిపాలిటీగా అవతరించింది. మొయినాబాద్, చిలుకూరు, పెద్దమంగళారం, అప్పోజిగూడ, హిమాయత్‌నగర్, ఎన్కేపల్లి, అజీజ్‌నగర్, ముర్తుజగూడ, సురంగల్ పంచాయతీలు మున్సిపల్‌లో విలీనమయ్యాయి. దీంతో ప్రస్తుతం పంచాయతీ కార్యాలయాలను వార్డు ఆఫీసులుగా మార్చారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వార్డు కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేయకపోవడంతో చిలుకూరు గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ కాజామొయిజుద్దీన్‌ను నిలదీశారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లలో సమస్యలు పరిష్కరిస్తాం

చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్‌లోని డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద శుక్రవారం జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేటాయించిన ఇళ్లలో లబ్ధిదారులు ఉండాలని సూచించారు. ఆర్వో వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేసి తాగు నీటి సౌకర్యం కల్పిస్తానన్నారు. రోడ్డు సౌకర్యం బాగా లేదని, విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చాయని, బస్‌స్టాప్ ఏర్పాటు చేయించాలని, భవనాలపై వర్షపునీరు నిలవడంతో గోడలు పాడవుతున్నాయని లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ యోగేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రమోహన్, నాయకులు గోపాల్‌రెడ్డి ఉన్నారు.


డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

వైభవంగా ఆలయ ప్రారంభోత్సవం


పూజల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దేముల్ తండాలో శుక్రవారం శ్రీవీరాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు స్పీకర్, ఎమ్మెల్యేలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మల్కోడ్ రమేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్‌చారి, నాయకులు గాజుల మాధవి, శోభారాణి, తారాబాయి, డీవై నర్సింహులు పాల్గొన్నారు.

స్వదేశీ ఉత్పత్తులను వాడాలి


వికారాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధికి స్వదేశీ ఉత్పత్తులను వాడాలని, స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని భృంగీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వదేశీ జాగరణ మంచ్ స్వదేశీ, విదేశీ ఉత్పత్తుల జాబితా కరపత్రం విడుదల చేశారు. స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ మహేందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ కుమారస్వామి, భృంగీ కళాశాల డైరెక్టర్ శివప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ వెంకట్ యాదవ్, పూడూరు మండల కన్వీనర్ ప్రేమ్‌కుమార్, హాస్పెస్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యతా ఫౌండేషన్ సేవలను విస్తరిస్తాం

ఆమనగల్లు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో ఐక్యతా ఫౌండేషన్ సేవలు విస్తరిస్తామని ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్లు, కడ్తాల్, కల్వకుర్తి మండలాల్లో పర్యటించారు. తర్నికల్ తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన తాగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి కల్పనే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమన్నారు. గాంధీనగర్ మైసమ్మ ఆలయంలో పూజలు చేశారు. మాజీ ఎంపీటీసీ పవన్‌కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోమ్లనాయక్, నాయకులు రాజు, దీప్లా, గోపాల్, వినోద్, గణేశ్, తులసీరామ్, ప్రవీణ్, వినోద్, ఆనంద్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రాజేందర్, రాఘవేందర్, కృష్ణయ్య, సాయికిశోర్ పాల్గొన్నారు.


నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాఘవేందర్ రెడ్డి

బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



షాబాద్‌లో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

షాబాద్/చేవెళ్ల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): షాబాద్, చేవెళ్ల మండల కేంద్రాల్లో శుక్రవారం బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు మద్దూరి మాణయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి దాదె హరీష్, బీజేవైఎం మండలాధ్యక్షుడు మహేష్, చేవెళ్లలో బీజేపీ చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

కడ్తాల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని కోరారు. శుక్రవారం కడ్తాల మండలంలోని వాసుదేవ్‌పూర్, మక్త మాదారం గ్రామాల్లో పర్యటించారు. సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. వాసుదేవ్‌పూర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన సక్రియ నాయక్, మక్తమాదారంలో ట్రాక్టర్ పైనుంచి పడి మృతి చెందిన కృష్ణయ్య కుటుంబాలను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కృష్ణయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

ఉమ్మడి జిల్లాలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందించారు. రంగారెడ్డి జిల్లాలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, వికారాబాద్ జిల్లాలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఈ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, స్వాతంత్ర్య సమరయోధులు, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి



వికారాబాద్





వికారాబాద్ కలెక్టరేట్‌లో విద్యార్థినుల నృత్యం







మేడ్చల్





స్వాతంత్ర్య సమరయోధురాలికి సన్మానం



ఫొటోలను తిలకిస్తున్న కలెక్టర్ మను చౌదరి

19న వికారాబాద్‌కు రాంచందర్‌రావు

వికారాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వికారాబాద్ జిల్లా పర్యటన ఈనెల 19న ఖరారైంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా భారీగా స్వాగత ఏర్పాట్లు చేసేందుకు పార్టీ శ్రేణులు సమాయత్త మవుతున్నాయి. మంగళవారం రామచందర్‌రావు కార్యకర్తలతో సమావేశం కానున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పార్టీలో అంతర్గత విబేధాలపై చర్చించనున్నట్లు సమాచారం.

ఆలయాభివృద్ధికి దాతలు ముందుకురావాలి



వెండి దీపాంతాలు అందజేస్తున్న మోహన్‌లాల్

కీసర, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కీసరగుట్ట ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ కోరారు. కీసర గ్రామానికి చెందిన మోహన్‌లాల్ చౌదరి తన పెద్ద కూమారుడు వినోద్ జ్ఞాపకార్థం దాదాపు రూ.2.50 లక్షల విలువైన వెండి దీపాంతాలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయ మహా మండపంలో మోహన్‌లాల్ కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్‌కు దీపంతలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో సుధాకర్ రెడ్డి, ప్రధాన అర్చకుడు బలరాం శర్మ పాల్గొన్నారు.

ధారూరు వినాయక ఉత్సవ కమిటీ

ధారూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ధారూరు గ్రామ పంచాయతీ వద్ద వినాయక ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా లింగంపల్లి అశోక్, గౌరవ అధ్యక్షుడిగా బుజ్జయ్యగౌడ్, శివానందం, ప్రధాన కార్యదర్శిగా గోవింద్ రాజ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా రఘుగౌడ్, రవీందర్‌గౌడ్, కోశాధికారిగా శశాంక్, కార్యదర్శులుగా పి.మహేశ్, కుమ్మరి రాము, వెంకట్, శ్రీని, గిరిగౌడ్, కృష్ణ, వెంకట్, లక్ష్మయ్య, సభ్యులుగా మల్లేశం, శేఖర్, సాయికుమార్, రాము గౌడ్, మహేష్, శివకుమార్, ప్రవీణ్, జి.శివకుమార్‌లను ఎన్నుకున్నారు.

మిత్రుల ఆర్థిక సాయం

బొంరాస్‌పేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 2వ తేదీన పరిగి దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు వెంకటయ్య, లక్ష్మి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. 2003-2004 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు శుక్రవారం వెంకటయ్య కుటుంబానికి రూ.51,200 ఆర్థిక సాయం అందజేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

కోట్‌పల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం లభిస్తుందని డాక్టర్ స్వామిదాస్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోట్‌పల్లి మెడిస్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి మొదటి బహుమతి నాసన్‌పల్లి రూ.5వేలు, రెండో బహుమతి రూ.2,500 క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

కొట్టుకుపోయిన జుంటివాగు చెక్‌డ్యాం వింగ్‌వాల్.. ఆందోళనలో అన్నదాతలు



వృథాగా పోతున్న నీరు

బషీరాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బషీరాబాద్-తాండూరు ప్రధాన రోడ్డు మార్గంలోని జుంటివాగు చెక్‌డ్యాం వింగ్‌వాల్ వరద ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయింది. భారీ వర్షాలకు వరద ఉధృతి పెరిగి వింగ్‌వాల్ కుప్ప కూలిపోవడంతో చెక్‌డ్యాంకు ప్రమాదం పొంచి ఉందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఈ చెక్‌డ్యాం కూడి వైపు వింగ్‌వాల్ వరద నీటి ఉధృతికి పూర్తిగా కూలిపోవడంతోపాటు భారీగా కోతకు గురైంది. దీంతో నీరంతా ఖాళీ అవుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వింగ్‌వాల్‌కు మరమ్మతులు చేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను గుర్తించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

18న ఆమనగల్లు బంద్

ఆమనగల్లు పట్టణ వ్యాపారుల పిలుపు

'మార్వాడీ గోబ్యాక్' అంటూ కరపత్రాలు

ఆమనగల్లు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మార్వాడీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో వ్యాపారస్తులు ఏకమయ్యారు. ఈ నెల 18న ఆమనగల్లు పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. మన ప్రాంతం.. మన వ్యాపారం పేరిట కిరాణా, వర్తక, వస్త్ర, స్వర్ణకార సంఘాల వ్యాపారులందరూ ఆందోళనకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే ఆయా సంఘాల వ్యాపారులు సన్నాహక సమావేశం నిర్వహించారు. కొత్తవారు రాకుండా చూసుకోవాలని ప్రస్తుతం కిరాణా, హార్డ్‌వేర్, జువెల్లరీ దుకాణాలు నిర్వహిస్తున్న మార్వాడీ వ్యాపారులకు సూచించారు. తమ ఆదేశాలను ఖాతరు చేయకపోతే పోరుబాట పడుతామన్నారు. మార్వాడీ దుకాణాల్లో కార్మికులను కూడా తమ వారినే పెట్టుకోవడంతో స్థానిక యువత ఉపాధి కోల్పోతున్నారని ఆరోపించారు. మార్వాడీ వ్యాపారులు గోబ్యాక్ అంటూ పెద్ద ఎత్తున కరపత్రాలు ముద్రించి శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఆమనగల్లులో మార్వాడీ వ్యాపారులకు వ్యతిరేకంగా స్థానిక వ్యాపారులు పోరుబాటకు సిద్ధమైన అంశం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు తెరలేపుతుంది.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



వాహనదారులతో మాట్లాడుతున్న సీఐ నగేశ్

బషీరాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తాండూరు రూరల్ సీఐ నాగేశ్ హెచ్చరించారు. బషీరాబాద్-తాండూరు రోడ్డు మార్గంలోని ఎన్కెపల్లిగేటు వద్ద శుక్రవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

కందుకూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మద్యం, గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని కందుకూరు సీఐ సీతారాం సూచించారు. శుక్రవారం ఏఎంసీ డైరెక్టర్ కె.విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సరస్వతిగూడలో నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ పాల్గొని మాట్లాడారు. యువకులు, గ్రామస్తులతో డ్రగ్స్, గంజాయి, మద్యం వాడమని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామస్తులు శ్రీనివాస్, బి.యాదయ్య, కె.వినోద్, వంశీ, మహేందర్, మల్లేష్, జి.జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పొల్కంపల్లిలో పంట పొలాలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పొల్కంపల్లి, మాదారం, రంగాపూర్, బసిరెడ్డిపల్లి, నజీరాబాద్ తదితర గ్రామాల్లో పంటపొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. అలాగే భూకంపం సంభవించిన బసిరెడ్డిపల్లి, రంగాపూర్, న్యామత్‌నగర్, నజీరాబాద్‌తండాలను సందర్శించారు. భూకంపకం గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, అంజనేయులు, బి.ప్రవీణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు, సైనికులు దేశానికి రెండు కళ్లు

బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

మొయినాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): దేశానికి అన్నం పెట్టే రైతులు, సరిహద్దులో దేశానికి రక్షణ కల్పించే సైనికులు భారతమాతకు రెండు కళ్లు అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని చందానగర్‌లోని వ్యవసాయ క్షేత్రాల్లో రైతులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రైతుల సంక్షేమానికి అనేక కర్యాక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్, జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరిపల్లి అంజయ్య యాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోరా నరసింహారెడ్డి, దిశా కమిటీ సభ్యుడు ప్రభార్ రెడి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి



మాట్లాడుతున్న అమరవాది లక్ష్మీనారాయణగుప్తా

తాండూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణగుప్తా అన్నారు. శుక్రవారం తాండూరులో నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్యవైశ్య రాజకీయ, ఆత్మీయ చైతన్య సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. పార్టీ ఏదైనా వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ కల్వ సుజాత మాట్లాడుతూ ఆర్య వైశ్య మహిళలు రాజకీయాల్లోకి రావాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ కన్వీనర్స్ తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా, చిగుర్లపల్లి రమేష్‌గుప్తా, కోకన్వీనర్లు నందారం ప్రశాంత్‌గుప్తా, కుంచం మురళిదర్ గుప్తా, వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కట్కం శివకుమార్‌గుప్తా, విశ్వనాథం సత్యనారాయణ గుప్తా, కోట్రిక విజయలక్ష్మి, తాటికొండ స్వప్న పరిమళ్, చిగురళ్లపల్లి మంజుల, బద్రీనాథ్, లక్ష్మణ్‌గుప్తా, సాప్రాశ్రీలత, మంకాల రాఘవేందర్, ఎదిరె కృష్ణ, వేముల కిరణ్, కట్ట రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

త్రివర్ణ శోభితం

వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో స్వాతంత్ర్య వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండాలతో త్రివర్ణ శోభితంగా మారాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రధాన కూడళ్లలో చౌరస్తాల్లో వివిధ పార్టీల నాయకులు, పలు వీధుల్లో యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతం ఆలపించారు. - ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



రాణి రుద్రమదేవి వేషధారణలో చిన్నారి

పరిగి: జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి





వికారాబాద్: ఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

పరిగి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి





కొడంగల్: సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో స్వాతంత్ర్య వేడుకలు

తాండూరు: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి





వికారాబాద్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

శామీర్‌పేట: రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ యాదగిరిరెడ్డి





వికారాబాద్: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్: కలెక్టర్ కార్యాలయంపై జెండా ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్





మేడ్చల్ టౌన్: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న స్థానికులు



మోమిన్‌పేట్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రవీందర్



బొంరాస్‌పేట్: స్వాతంత్ర్య వేడుకల్లో తహసీల్దార్ పద్మావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి



బషీరాబాద్: రెవెన్యూ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ షాహిదాబేగం



పెద్దేముల్: కొండాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు



యాలాల: కాంగ్రెస్ మండల కార్యాలయం ఎదుట జెండా వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోట్‌పల్లి: తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవంలో తహసీల్దార్ శ్రీనివాస్



కులకచర్ల: ఎంపీడీవో కార్యాలయంపై జాతీయ జెండా ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



దోమ: తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండావిష్కరణలో తహసీల్దార్ గోవిందమ్మ, అధికారులు, నాయకులు



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజేష్



ఘట్‌కేసర్ రూరల్: ఘట్‌కేసర్ తహసీల్దారు కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ డీఎస్ రజిని

కొడంగల్: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ విజయ్‌కుమార్





ధారూరు: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జెండా వందనం చేస్తున్న మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి

కీసర: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్





నవాబుపేట: బస్టాండ్ ఆవరణలో జెండా ఆవిష్కరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు



బంట్వారం: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న చైర్మన్ రాంచంద్రారెడ్డి



చౌడాపూర్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్వాతంత్ర్య వేడుకల్లో తహసీల్దార్ వహీదాఖాతున్, నాయకులు



తాండూరు రూరల్: జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ తారాసింగ్



పూడూరు: జాతీయ జెండాకు వందనం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ తదితరులు



ఘట్‌కేసర్: జోడిమెట్ల కాకతీయ నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



కొడంగల్ రూరల్: చిట్లపల్లి రైతువేదిక ఎదుట జెండాను ఎగురవేస్తున్న ఏఈవో

స్వామి వివేనంద యువజన సంఘం అధ్యక్షుడిగా మాయ గోవర్ధన్



యువజన సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మర్రిపల్లిగూడ స్వామి వివేనంద యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మర్రిపల్లిగూడలోని శ్రీ బీరప్పస్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన యూత్ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాయ గోవర్ధన్, ఉపాధ్యక్షుడిగా మేకల మహేశ్, ప్రధానకార్యదర్శిగా బాల్ద కిషోర్, సంయుక్త కార్యదర్శిగా బాల్ద హరికృష్ణ, కోశాధికారులుగా మేకల రాజు, మాయ మహేందర్‌లను ఎన్నుకున్నారు. యూత్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయనున్నట్లు నూతన అధ్యక్షుడు మాయ గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పారిశుధ్యంపై నిర్లక్ష్యం చెయ్యొద్దు

బంట్వారం: హాస్టల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయొద్దని బంట్వారం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి మజీదాఖాన్ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన బంట్వారం కేజీబీవీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు 500 శానిటరీ న్యాప్కిన్స్ పంపిణీ చేశారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

కులకచర్ల: తిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులు నీటి ట్యాంకును శుభ్రంచేశారు. పంచాయతీ కార్యదర్శి హరీశ్వర్‌రెడ్డి దగ్గరుండి పనులు చేయించారు.

పదవీ కాలం పొడిగింపుతో మరింత బాధ్యత

కులకచర్ల: ప్రజాప్రభుత్వం సహకారసంఘాల పదవీ కాలం మరో ఆరునెలలు పొడగించి తమపై ఎంతో బాధ్యతను పెట్టిందని హెచ్‌డీసీసీబీ డైరెక్టర్, కులకచర్ల సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. సహకార సంఘాల పదవీ కాలం ఆరునెలలు పొడిగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తంచేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కులకచర్ల: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. కులకచర్లలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను గురువారం రాత్రి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంట సామగ్రి, బియ్యం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

మద్యపాన నిషేధంపై అవగాహన

బొంరాస్‌పేట్: 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వడిచర్ల గ్రామంలో మద్యపాన నిషేధంపై పంచాయతీ కార్యదర్శి సువర్ణ శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు.

మండల ప్రత్యేక అధికారిగా రాజేశ్వరి

ధారూరు: జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వరి మండల ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు.

అభివృద్ధిలో పరుగులు

(ఐదో పేజీ తరువాయి)

సొంత ఇంటి కల సాకారం చేయాలని జిల్లాకు మంజూరైన 13,640 ఇళ్లల్లో ఇప్పటి వరకు 10,885 ఇళ్లు నిర్మించేందుకు ఆమోదం తెలిపారన్నారు.

రూ.23వేల కోట్లతో ఐటీఐ సెంటర్ల అప్‌గ్రేడ్

మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 4 కోట్ల మంది మహిళలు ఉచిత రవాణా సదుపాయం సద్వినియోగం చేసుకున్నారన్నారు. పేదమహిళలకు సబ్సిడీపై రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తుండగా, జిల్లాలో ఇప్పటి వరకు 1,04,300 సిలిండర్లను సరఫరా చేశారని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా పేర్కొనే రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ ఉండాలనే లక్ష్యంతో జిల్లాలో కొత్తగా 25,669 రేషన్ కార్డులు జారీ చేశారన్నారు. కొడంగల్‌లో రూ.197.50 కోట్లతో మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలల నిర్మాణం పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు తాండూరు, వికారాబాద్, మర్పల్లి ఐటీఐలను టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ సహకారంతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసే పనులు రూ.23 కోట్లతో కొనసాగుతున్నాయని చెప్పారు. భూభారతికి వివిధ సమస్యలపై 14 వేల దరఖాస్తులు రాగా, వాటిలో 9,500 దరఖాస్తులు పరిష్కారమయ్యాయి అన్నారు. జిల్లాలో 139 మంది అర్హులైన అభ్యర్థులకు మొదటి విడతలో లైసెన్స్ సర్వే సిస్టమ్‌పైన శిక్షణ పూర్తి కాగా, మండల సర్వేయర్ల వద్ద అప్రెంటీస్ శిక్షణ కొనసాగుతోందన్నారు.

మూడు వేల మందికి ఉద్యోగాలు

అనంతగిరి కొండలను రూ.1,000 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం చేసుకుందని, ఈ ప్రాజెక్టుతో మూడు వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రసాద్‌కుమార్ చెప్పారు. స్వదేశీ దర్శన్‌లో భాగంగా అనంతగిరి, కోట్‌పల్లి, సర్పన్‌పల్లి ప్రాజెక్టులు, బుగ్గ రామలింగేశ్వర ప్రాంతాలను రూ.110 కోట్లతో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధి కోసం రూ.10 కోట్లతో అనంతగిరి, కోట్‌పల్లి, గొట్లపల్లి అంతారం, బొంరాస్‌పేట్, జాఫర్‌పల్లిల్లో పట్టణ ఉద్యానవనాలు మంజూరయ్యాయన్నారు. జిల్లాలో కోట్‌పల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.90 కోట్లు, జుంటుపల్లికి రూ.5.71 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, మోమిన్‌పేట్ మండలం, ఏన్కతలలో రూ.45 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో రూ.2091 కోట్లతో 48 రోడ్లు, వంతెనలు, భవనాల పనులు మంజూరు కాగా, వివిధ దశల్లో కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డీఆర్వో మంగీలాల్, ఆర్డీవో వాసుచంద్ర, ఆర్టీఏ సభ్యుడు ఎర్రవల్లి జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

289 మందికి ప్రశంసా పత్రాలు

వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రదర్శన కబరిచిన బాలబాలికలకు స్పీకర్ జ్ఞాపికలు అందజేశారు. కలెక్టరేట్ ఆవరణలో అభివృద్ధి, సంక్షేమంపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను స్పీకర్ ప్రసాద్‌కుమార్, కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ రుణాల కింద పట్టణ, గ్రామీణ మహిళా సంఘాలకు చెక్కులను స్పీకర్ అందజేశారు. అలాగే జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 289 మందికి అసెంబ్లీ స్పీకర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ సంబంధిత శాఖల అధికారులు ప్రశంసాపత్రాలు అందజేశారు.

తెలంగాణ రైజింగ్-2047

(ఐదో పేజీ తరువాయి)



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రభుత్వ సలహాదారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లి అభివృద్ధిలో పరుగులు పెట్టించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కలెక్టర్ మను చౌదరి, డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్‌లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, డీఆర్‌వో హరిప్రియ ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన స్వాతంత్ర్య సమర యోధురాలు జానాభాయ్‌ని అధికారులతో కలిసి శాలువాతో సత్కరించారు.

రైల్వేలైన్ సర్వే పూర్తి

(ఐదో పేజీ తరువాయి)

అవసరం, వంతెనల నిర్మాణం, అటవీ భూములు, ఆర్థిక, సాంకేతిక, పర్యావరణ భూ సంబంధిత అంశాలు, నేల స్వభావం విశ్లేషించినట్లు తెలుస్తుంది. ఈ రైల్వేలైన్‌లో అన్నింటిని పరిశీలించి రైల్వేశాఖకు ఆదాయం రానున్నట్లు అంచనాకు వచ్చినట్లు తెలిసింది. సాధారణంగా రెవెన్యూ పది శాతం ఉంటే రైల్వేశాఖ సులభంగా పచ్చ జెండా ఊపుతుంది. ఇందుకు ప్రాథమిక సర్వేలో మార్పులు, చేర్పులతో కొడంగల్ మీదుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

15-20 రైల్వేస్టేషన్‌ల ఏర్పాటు

ఈ రైల్వేలైన్ ఏర్పాటులో 15 - 20 స్టేషన్‌లు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. రైల్వేలైన్ 122 కిలో మీటర్ల దూరంలో రూ.2వేల కోట్లతో రైలుమార్గం కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో జితేందర్‌రెడ్డి పలుమార్లు రైల్వేలైన్ కోసం ప్రయత్నాలు చేశారు. ప్రధాన స్టేషన్‌లుగా మక్తల్, నారాయణపేట్, దామర్‌గిద్ద, దౌల్తాబాద్, కొడంగల్, తుంకిమెట్ల, పరిగి, వికారాబాద్ వరకు చేరుకుంటుంది. వీటితో పాటు చిన్న చిన్న స్టేషన్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ రైలుమార్గం ఏర్పాటుతో వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట్ జిల్లాలోని ప్రాంతాల ప్రజలకు లబ్ధి చేకూరనుంది.

క్రైం కార్నర్

మహిళ అదృశ్యం



స్వర్ణలత

మోమిన్‌పేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళా అదృశ్యమైన ఘటన మోమిన్‌పేట్‌లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రయన్‌పల్లికి చెందిన స్వర్ణలత గృహిణి. గురువారం పని నిమిత్తం మోమిన్‌పేట్‌కు వెళ్లింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో శుక్రవారం మోమిన్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అరవింద్ తెలిపారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎస్‌ఐకి స్పీకర్ ఆదేశాలు

ధారూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నాగారం గ్రామానికి చెందిన దంపతులపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఎస్‌ఐ రాఘవేందర్‌ను ఆదేశించారు. నాగారం గ్రామానికి చెందిన దంపతులు నీరటి భారతమ్మ, అంజి నిర్వహిస్తున్న హోటల్‌కు ఈనెల 13వ తేదీన సాయంత్రం కొంతమంది యువకులు వచ్చి నూడుల్స్‌లో వంట నూనె తక్కువ వేశారని గొడవపడ్డారు. దంపతులిద్దరిపై మారణాయుధాలతో దాడి చేశారు. దీంతో తీవ్రంగా గాయపడిన దంపతులు తమపై దాడి చేసిన యువకులపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని శుక్రవారం ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. ఎస్పీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉన్నారని కార్యాలయ సిబ్బంది చెప్పటంతో అక్కడి నుంచి వేడుకలు జరుగుతున్న గ్రౌండ్‌కు బాధిత దంపతులు వచ్చారు. ఎస్పీ నారాయణరెడ్డిని కలవటానికి వెళ్లిన వీరిని వేడుకల్లో ఉన్న స్పీకర్ గమనించి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్పీకర్ అక్కడే ఉన్న ఎస్‌ఐ రాఘవేందర్‌ను పిలిచి దాడి చేసిన యువకులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు బాధితులు తెలిపారు.

నేడు తాండూరులో మహాగర్జన

- హాజరుకానున్న మందకృష్ణ

తాండూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తాండూరు నియోజకవర్గం చేయూత, దివ్యాంగుల పింఛన్ దారుల సంఘం, ఎమ్మార్పీఎస్‌ల సంయుక్తంగా ఆధ్వర్యంలో ఈనెల 16న (నేడు) తాండూరు పట్టణం సీతారాంపేట్‌లోనున్న గగ్రణి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాగర్జన సదస్సును చేపట్టారు. ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారు. సదస్సును విజయవంతం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మల్లికార్జున్, ఉపాధ్యక్షులు జిన్‌గుర్తి నర్సిములు, మాజీ అధ్యక్షులు ఆశన్న కోరారు.